



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
శుక్రవారం | 25 జులై 2025 | పేజీలు 8

# ఇంజనీరింగ్ విద్యకు రారాజుగా 'పేస్'

బిటెక్ అడ్మిషన్స్‌లో పేస్ ప్రభంజనం

జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచిన పేస్ ఇంజనీరింగ్ కళాశాల

అత్యధిక సంఖ్యలో కళాశాలను ఎంచుకున్న విద్యార్థినీ, విద్యార్థులు

మరోసారి తల్లిదండ్రుల నమ్మకానికి కేరాఫ్‌గా పేస్ విద్యాసంస్థలు

సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ వెల్లడి

5లో...



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మడ అడవుల దినోత్సవం జయప్రదంగా నిర్వహించాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: మడ అడవుల దినోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మడ అడవుల దినోత్సవం నిర్వహణపై మొక్కలు నాటే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. సూర్యలంక తీర ప్రాంతం, నగర వనాన్ని ఆయన పరిశీలించారు. మడ అడవుల దినోత్సవానికి బాపట్ల సూర్యలంకకు ఏపీ ఉప ముఖ్యమంత్రి, పంచాయితీశాఖ మంత్రి కె పవన్ కళ్యాణ్ జిల్లాకు రానున్నారని కలెక్టర్ చెప్పారు. మడ అడవులు వృద్ధి



చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా మొక్కలు నాటుతామన్నారు. సూర్యలంకలోని అటవిశాఖ కు చెందిన నగరవనం, సూర్యలంక తీర ప్రాంతంలోని అటవీ భూములను కలెక్టర్ పరిశీలించారు. మడ అడవులు పెరగడం ద్వారా ప్రకృతి విపత్తుల మంచి తీవ్రమైన నష్టం జరగకుండా అరికట్టగలమన్నారు. వాటి ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మంత్రి పర్యటనను జయప్రదం చేయాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్ కుమార్, డిపిఓ ప్రభాకర్ ద్వామా పిడి విజయలక్ష్మి, బాపట్ల ఆర్డీవో గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి గ్రామపార్టీ అధ్యక్షుడిగా అన్నం యశోదరెడ్డి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని గోకరాజు నల్లిబోయిన వారి పాలెం గ్రామంలో బుధవారం వైఎస్ఆర్ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా అన్నం యశోద రెడ్డి ని గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఉయ్యూరు లీలా శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర వైఎస్ఆర్సిపి సభ్యులు మండే విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ డబ్బాకూటి మాధవరావు, వైఎస్ఆర్సిపి గ్రామ కార్యకర్తల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అన్నం యశోద రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామంలో అహర్నిశల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కల సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి, అక్కల శ్రీనివాస్ రెడ్డి, కుక్కల రాంరెడ్డి, పిట్టు రమణారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ కవి గుర్రం జాషువా 54వ వర్ధంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాజు జీవించు రాతి విగ్రహ ములందు సుకవి జీవించు ప్రజల నాల్కలందు అని కవి యొక్క ఔన్నత్యాన్ని చాటి చెప్పిన విశ్వకవి గుర్రం జాషువా అని రావూరి నరసింహ వర్మ కొనియాడారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన గుర్రం జాషువా 54వ వర్ధంతి సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ గుర్రం జాషువా కాందిశీకుడు, గబ్బిలం, చిదానంద సుప్రభాతం, రుక్మిణి కళ్యాణం, క్రీస్తు చరిత్ర వంటి గొప్ప రచనలు చేశారన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ ఫిరదౌసి కావ్యం లో ఒక కవి యొక్క వేదనను అద్భుతంగా చిత్రీకరించారు అన్నారు. సాహితీ భారతి సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ గుర్రం జాషువా సమకాలీన సమాజానికి సాహిత్య రూపాన్ని ప్రసాదించారన్నారు. ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కాళిదాసు తదితరులు జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## ఏలూరుని సన్మానించిన రోటరీ సభ్యులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విదేశీ పర్యటనను కుటుంబ సమేతంగా దిగ్విజయంగా పూర్తి చేసుకొని స్వదేశానికి విచ్చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సీనియర్ రొటేరియన్, డిస్ట్రిక్ట్ 3150 జిల్లా సభ్యులు, రిటైర్డ్ ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ ఏలూరి హరిబాబును రోటరీ సభ్యులు ఘనంగా సన్మానించారు. రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిట్టా శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, సీనియర్ రొటేరియన్ బూర్లె రామ సుబ్బారావు, జులగంటి వెంకట కృష్ణారావు,ఎస్ రమేష్ బాబు, కొల్లా శ్రీనివాసరావు, కోళ్లపూడి ఉపేంద్ర గుప్తా, మోరిశెట్టి సుధీర్ కుమార్, తాళ్లూరి మల్లికార్జునరావు, మస్తాన్ వలి, కోళ్లపూడి బాలాజీ, వెంకటేశ్వరరావు, పిన్నిబోయిన శ్రీమన్నారాయణ, తటవర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

## 10 యానాది కుటుంబాలను దత్తత తీసుకున్న కలెక్టర్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని 10 యానాది కుటుంబాలను దత్తత తీసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి కృష్ణ పేదరికం నిర్మూలన అనే లక్ష్యంతో పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పి4 కార్యక్రమంలో భాగంగా 10 యానాది కుటుంబాలను దత్తత తీసుకున్నారు.

## రొయ్యల కంపెనీలను తనిఖీ చేసిన అధికారులు





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ జి. వెంకట మురళి ఆదేశాల మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఒంగోలు ఏఇ, భాస్కర వర్మ, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఫిషరీష్ డిడి గాలి దేవుడు కలసి గురువారం మండల కేంద్ర ంలో ఉన్న రొయ్యల కంపెనీలైన రాయల్ మెరై న్, ఐ ఆర్ జి, మరియు ఇతర కంపెనీలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. కంపెనీ లోని అన్ని ప్రాంతాలను పరిశీలించి రొయ్యల కంపెనీ లో నుండి వస్తున్న వేస్ట్ వాటర్ ను ఫిల్టర్ చేస్తున్నారా లేదా ఎక్కడకు వదులుతున్నారు అని కంపెనీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రొయ్యల కంపెనీలకు అన్ని అనుమతులు ఉన్నాయా లేదా అని రికార్డులను పరిశీలించా రు. కంపెనీలో ఉన్న అన్ని యూనిట్లు పనిచేస్తున్నాయా కంపెనీలో ఎలాంటి పరిశుభ్రత ఉంది అని పరిశీలించారు. వారి వెంట డిప్యూటీ ఎంపీడీవో కుమారస్వామి, ఎఫ్ డి ఓ. భాస్కర రెడ్డి, నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి జి .శ్రీనివాస రావు, వీఆర్వో వేణు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## టిబి వ్యాధిపై విద్యార్థులకు అవగాహన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గురుకుల పాఠశాల విద్యార్థులకు ఇంటెన్సిఫైడ్ టీ బి ముక్త్ భారత్ అభియాన్ క్యాంపెయిన్ అవగాహన కార్యక్రమం పట్టణంలోని పాడిసన్ పేట, యు పి హెచ్ సి పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బాపట్ల జిల్లా లెప్రసీ, టిబి, ఎయిడ్స్ నివారణ అధికారి ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యార్థులకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిస్టిక్ టిబి డిపార్ట్మెంట్ స్టాఫ్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గటం, తగ్గినప్పుడు కళ్ళలో రక్తం రావటం, రాత్రిపూట చెమటలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే టీ బి పరీక్షలు చేసుకోవాలని వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వం ఉచితంగా మందు లు పంపిణీ చేస్తున్నారు. టిబి వ్యాధిగ్రస్తులు క్ర మం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడి తే వ్యాధి నయమవుతుంది అలాగే ఈ ఆరు నెల ల కాలంలో ప్రభుత్వం వ్యాధిగాస్తుని బ్యాంక్ అకౌంట్లో నెలకు రూ.1000 లు చొప్పున రూ.6000 లు జమ చేస్తుంది అని తెలియ జేశారు. కార్యక్రమంలో ఎన్ టి ఈ పి డిస్టిక్ టిబి డిపార్ట్మెంట్, బాపట్ల టి యు సిబ్బంది, హెల్త్ విజిటర్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసిటి యాజమాన్యంపై ఏసిటి ఆపరేటర్స్ ఫిర్యాదు






బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బిసిటీ కేబుల్ యాజమాన్యం నియంత ధోరణి అదుపు చెయ్యాలి అన్నారు. విన్నకోట వీరయ్య నాయుడు. బాపట్ల పట్టణం కేబుల్ నెట్వర్క్ ప్రసారాలకు అంతరాయం కలిగించేలా బిసిటీ కేబుల్ నెట్వర్క్ యాజమాన్యం చేస్తున్న దుశ్చర్యలను ఖండిస్తూ ఏసిటీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు అనంతరం కలెక్టరేట్ కు ర్యాలీగా వెళ్లి ఇంచార్జ జెసి గంగాధర్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏసిటీ నెట్వర్క్ కార్మిక సంఘం నాయకుడు విన్నకోట వీరయ్య నాయుడు మాట్లాడుతూ పట్టణంలో గత 40 సంవత్సరాలుగా కేబుల్ ప్రసారాలు వివిధ నెట్వర్క్ ద్వారా నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రసారాలను అందిస్తూ పనిచేశామన్నారు. కొత్తగా ఏర్పడిన బాపట్ల కేబుల్ టెలివిజన్ యాజమాన్యం ఏ సిటీ కేబుల్ టెలివిజన్ ప్రసార వైర్లను తొలగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని. రాజకీయ నాయకుడి అండదండలతో దుశ్చర్యలకు పాల్పడుతున్నారని వారి నియంత ధోరణిని అరికట్టాలని అధికారులకు విన్నవించుకు న్నారు. ఈ నిరసన ర్యాలీలో పట్టణ మండల కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## హరిహర వీరమల్లు సినిమా వీక్షించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు చలనచిత్ర అగ్ర కథానాయకుడు పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు సినిమా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన సందర్భంగా బాపట్ల వి సెల్లులాయిడ్ థియేటర్లో ప్రదర్శించబడుతున్న సినిమాను మొదటి రోజు పవన్ కళ్యాణ్ అభిమాని జనసేన నాయకుడు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో అభిమానులతో కలిసి బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర



వర్మ రాజు కేకు కోసి సినిమా విజయవంతంగా ప్రదర్శించాలని ఆకాంక్షించి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానులతో కలిసి సినిమాను వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రను చూడ చక్కగా చిత్రీకరించారని కుటుంబ సమేతంగా అందరూ వీక్షించదగ్గ చిత్రమని ప్రేక్షకులను అలరింపజేస్తూ అద్భుతమైన విజయం సాధిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన యువనాయకుడు కారుమూరి ఆంజినేష్ నాయుడు, ఏసోబు, నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు.



## నిరుపేద లేని రాష్ట్రంగా ఉండాలి అనేది ప్రభుత్వ లక్ష్యం: కలెక్టర్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ వెంకట మురళి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పి4 సర్వేలో భాగంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన 10 యానాది కుటుంబాలను జిల్లా కలెక్టర్ వెంకట మురళి దత్తత తీసుకున్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద బంగారు కుటుంబాలతో జిల్లా కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బంగారు కుటుంబాలకు ఉపాధి, గృహ నిర్మాణ కల్పన, పిల్లలకు చదువు, చేయూత కింద ఆటోలు చేకూరుస్తామని వారికి హామీ ఇచ్చారు. ఆయన సొంత నిధుల నుండి ప్రతి కుటుంబానికి 50 వేల రూపాయలు ప్రకటించారు. గ్రామాలలోని బంగారు కుటుంబాలని గ్రామ స్థాయి నాయకులు అధికా రులు 10 కుటుంబాల చొప్పున దత్తత తీసుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా మండల గ్రామస్థాయి అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# కస్తూర్బా... పల్లె చదువుకి పటిష్ట నిలయం

- టీచర్లతోనే తల్లుల మాదిరి నిబద్ధత విద్యార్థుల్లో నూతన శక్తి
- యోగా, గేమ్స్, విలువల బోధనతో సుస్థిర జీవనశైలికి శిక్షణ
- అధికారులు పలుమార్లు పర్యటించి మెచ్చుకున్న ఆదర్శ పాఠశాల





పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలు వెనుకబడినవని అంటారు. కానీ పామూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చూస్తే ఆ మాటే వెనక్కి తీసుకుంటారు. కార్పొరేట్ మాదిరి గానూ కాదు కార్పొరేట్‌కి మార్గదర్శకంగా నిలిచే విధంగా విద్యాబోధన, నైతికత, వ్యక్తిత్వ వికాసం అన్నింటిలోనూ ముందుంటు ప్రభుత్వం చేపట్టిన చదువే మార్గం అనే తత్వానికి జీవం పోస్తుంది. పామూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పేరు వినగానే ఇప్పుడు విద్యా రంగంలో విశ్వాసం కలుగుతుంది. ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకూ 291 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. కానీ ఇది కేవలం చదువుకునే స్థలం కాదు పూర్తి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే కేంద్రంగా మారింది. ఉదయం వ్యాయామం, యోగా, సృజనాత్మక తరగతులు సాయంత్రం ఆటలు, పోటీలు ఈ పాఠశాలలో చదువుతో పాటు శరీర సౌష్టవం, మనోధైర్యం, ఆచరణ పరంగా విలువలు నేర్పుతున్నారు. పదో తరగతి విద్యార్థినులు గత ఏడాది 85 శాతం ఉత్తీర్ణత సాధించడం పాఠశాలలో సాగుతున్న నాణ్యతను నిగూఢంగా తెలుపుతోంది. ఉపాధ్యాయులంతా విద్యార్థులకు తల్లుల్లా, తోబుట్టువుల్లా మారి బోధన అందిస్తున్నారు. ప్రిన్సిపాల్ కటకం సజన పర్యవేక్షణలో ప్రతి విద్యార్థిని నిష్ణాతురాలిగా తీర్చిదిద్దబడుతోంది. భోజనంలో ప్రభుత్వం సూచించిన మెనూను సమర్థవంతంగా అమలు చేస్తూ, మూడు పూటలా రుచికరమైన, పోషకాహారంతో కూడిన ఆహారం అందిస్తున్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా ఎదిగేలా టీచర్లు కట్టుబాటుగా పని చేస్తున్నారు. ఇంత శ్రమను చూసిన విద్యాశాఖ, రెవెన్యూ, పోలీస్, ఐసీడీఎస్ అధికారులు పాఠశాలను పర్యటించి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం మోడల్ స్కూల్ ఆదర్శంగా నిలుస్తోంది అని మెచ్చుకున్నారు.





## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఒంగోలు మేజర్‌న్యూస్: ఒంగోలులో మం గమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర సంతనూతల పాడు నియోజకవర్గ ఎమ్మెల్యే గారి కార్యాల యంలో పెర్ణమిట్టకు చెందిన కైల సుబ్రహ్మణ్యం గారికి వైద్య ఖర్చుల నిమిత్తం 2,48,457 లక్షల రూపాయలు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి సియంఆర్‌ఎఫ్ చెక్కులను అందచేసిన సంతనూ తలపాడు నియోజకవర్గ శాసనసభ్యు లు గౌ.శ్రీ. బి. ఎన్. విజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సంతనూతలపాడు నియోజకవర్గం**

మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు గ్రామంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్ని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కర పత్రాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యల గురించి అడిగితెలుసు కున్న సంతనూతలపాడు నియోజకవర్గ శాసన సభ్యులు గౌ. శ్రీ. బి. ఎన్. విజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వర రావు గారు, పెద్దకొత్తపల్లి సొసైటీ చైర్మన్ మండవ హరిప్రసాద్ రావు,సర్పంచ్ శిల్ప సౌందర్య, మజి సర్పంచ్ మండవ వెంకటస్వామి ,మాజీ సర్పంచ్ దాసరి రమేష్,నియోజకవర్గ సలహాదా రులు మండవ జయంత్ బాబుగారు, పోతినేని శ్రీనివాసరావు,గోరంట్ల చిరంజీవిగారు, మంద పల్లి శ్రీనివాసరావుగారు, గట్టినేని అయ్యన్న గారు, దగ్గినేని నరసింహారావు గారు, ముప్పా రవీంద్రగారు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్‌స్టేషన్ సందర్శించిన సిఐ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం స్థానిక పోలీసుస్టేషన్‌ను పామూరు సిఐ భీమానాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషనులో రికార్డులు కేసుల వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలో నేరాల నియంత్రణకు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకచర్యలు తీసుకోవాలని అదేవిధంగా మత్తుపదార్థాల వలన కలిగే నష్టాలు ఆరోగ్య సమస్యలు, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యాసంస్థలలో విద్యార్థులకు అదేవిధంగా సమాజంలో యువతకు మత్తుపదార్థాల నియంత్రణపై ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్స్, గంజాయి ఇతర మత్తుపదార్థాలను సమాజంలో లేకుండా పూర్తికట్టడి చేయడానికి ప్రత్యేకదృష్టి పెట్టాలని పోలీసు సిబ్బందికి సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ బీమానాయక్, యస్ఐ యం.వెంకటేశ్వర నాయక్, సిబ్బంది ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి: ఏడిఏ



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి కేవీకే నందు వివిఏలకు మూడు రోజులు ప్రకృతి వ్యవసాయం పైన శిక్షణ కార్యక్రమం ఏడిఏ కె.బాలాజి నాయక్ ఆధ్వర్యంలో ప్రారంభిం చడం జరిగింది. గురువారం మొదటిరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, గ్రామాల్లో ప్రతి రైతు చేత ఒక ఎకరం ప్రకృతి వ్యవసాయం చేయించాలని దర్శి వ్యవసాయ శాఖ ఏడిఏ కె.బాలాజీ నాయక్ వీఏఏలు, విహెచ్‌ఏలకు సూచించారు. దర్శి మండలం శివరాజ్ నగర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై విఏఏలు, వీహెచ్‌ఏలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీఏఏలకు రిజిస్ట్రేషన్, ప్రీ టెస్ట్ నిర్వహించడం జరిగింది. రైతు సాధికార సంస్థఆర్ వైఎస్ఎస్, ఈవిసి టి.విజయ్ కుమార్ ప్రకృతి వ్యవసాయం గురించి జూమ్ మీటింగ్, టీవీ లైవ్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ మాస్టర్ ట్రైనర్ వై. మేరీడేటిల్లా, వ్యవసాయ అధికారులు, పొదిలి, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు, కురిచేడు, దొనకొండ, మర్రిపూడి మండలాల విఏఏలు, వీహెచ్‌ఏలు, ఎన్‌ఎఫ్‌ఏ మనోజ్ కుమార్, మాస్టర్ ట్రైనర్ జె.ప్రభాకర్, ఏపీసీఎన్‌ఎఫ్ యూనిట్ ఇన్చార్జిలు, సీడ్ టు సీడ్ రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు సజావుగా చేపట్టి మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, మునిసిపల్ కమీషనర్లను, పంచాయతీ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వర రావు, జిల్లా మలేరియా నిర్మూలన అధికారి డా. మధుసూదనరావు, జడ్పీ సిఇవో చిరంజీవి, ఒంగోలు మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, ఇరిగేషన్ ఎస్.ఈ వరలక్ష్మి, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పిడి సువర్ణ, డిఆర్డిఎ పీడీ నారాయణ, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, బీసీ వెల్ఫేర్ అధికారి నిర్మలజ్యోతి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి వరలక్ష్మి, డిడి మైన్స్ రాజశేఖర్, జిల్లాలోని అన్నీ మునిసిపాలిటీల కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు కళాశాల విద్యార్థులకు అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు ఉద్యాన కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రయోగాత్మకంగా సూర్యరశ్మితో పండ్లు, కూరగాయలు నిల్వచేయు విధానం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాలలో చదివిన పూర్వవిద్యార్థులు సాయి మనోజ్, ససావలి జిల్లాలోని మార్కాపురంలో ప్రారంభించిన సూర్యరశ్మి వలన పండ్లు, కూరగాయలు నిల్వచేయు ప్రాసీసింగ్ యూనిట్లు విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సూర్యరశ్మి వలన పండ్లు నిల్వచేయుట, మార్కెటింగ్ చేసేవిధానం వ్యాపారాభివృద్ధి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఝాన్సీ, చైత్ర, యూనిట్ నిర్వాహకులు, విద్యార్థులు ఉన్నారు.



## బంగారు కుటుంబాలపై అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పేదరిక నిర్మూలనకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4సర్వే గుర్తించిన బంగారు కుటుంబాలపై మండలంలోని కోవిలంపాడు గ్రామంలో అవగాహన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో 29 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా అభివృద్ధి చేయడానికి గుర్తించిన జాబితా వివరించి అభ్యంతరాలు ఉంటే తెలపాలని అన్నారు. అనంతరం బంగారు కుటుంబాలుగా తీర్చిద్దేందుకు మార్గదర్శకులు దత్తత తీసుకోవాలని గ్రామానికి చెందిన పలువురు గ్రామపెద్దలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేష్, పంచాయతీ ప్రముఖులు షేక్ బుజ్జి(సర్పంచ్), అమడసాని బాలకేశవరెడ్డి, దొనపాటి మోహనరెడ్డి, షేక్ రజ్జాబ్ బాషా, షేక్ ఖాజావలి, గోను రాజశేఖరరెడ్డి, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి: ఏపిటిఎఫ్



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: పిఆర్‌సిని నియా మకం చేసి 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి ఏపీ టిఎఫ్ డిమాండ్ నూతన పిఆర్‌సి నియామకం చేయవలసిన సమయం 2 సంవత్సరాలు దాటుతున్నా ప్రభుత్వం ఏమి పట్టించుకోకుండా వ్యవహరించడం శోచనీయమని, వెంటనే 30శాతం ఐఆర్ ప్రకటించాలని ఏపీటిఎఫ్ హనుమంతునిపాడు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవి సుబ్బయ్య, జి.శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. హనుమంతునిపాడు మండలంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటిఎఫ్) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలు ప్రకటించాలని, ఉపాధ్యాయులకు రావలసిన అరియర్స్ చెల్లించాలని, పెన్షనర్ బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు పి.మాలకొండయ్య, పాకల శ్రీనివాసులు, కె.రామ్మోహన్, ఇండ్ల ప్రసాద్, హజరత్ రెడ్డి, జి.రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళుతున్న ఉద్యోగులకు వీడ్కోలు సత్కారం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామ సచివాలయం లో విధులు నిర్వర్తించి సాధారణ బదిలీలో భాగంగా వేరే ప్రాంతాలకు వెళుతున్న సచివాలయ ఉద్యోగులను కార్యదర్శి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి మాట్లాడుతూ సచివాలయం-1,2 లోని ఉద్యోగస్తులు బదిలీపై వేరు వేరు ప్రాంతాలకు వెళుతున్న సందర్భంగా సత్కరిస్తున్నట్లు తెలిపారు.ఉద్యోగస్తుల విధివిధానాలను అలసత్వం వహించడం వల్ల వారి ఎంప్లాయి లైఫ్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించలేరని,ఉన్నతాధికారులు నిర్దేశించిన టార్గెట్లను విధిగా చేయడం ద్వారా ఉన్నతాధికారుల మన్ననలను,గ్రామ ప్రజల ఆశీస్సులు ఉంటాయన్నారు.కార్యక్రమంలో మాచర్ల నాగరాజు, మాచర్ల హేమ సుందరరావు,పంచమర్తి హేమంత్ కుమార్,సంగాబత్తుని వెంకటేశ్వరరావు,గాత్రం బాలకృష్ణ,గట్టు శ్రీనివాసరావు,వార్డు సభ్యులు, సచివాలయ ఉద్యోగస్తులు,వీఆర్వో ఎన్ లక్ష్మి పాల్గొన్నారు.

# డ్రైవింగ్ స్కూల్ పూర్తి చేసేందుకు కృషి చేస్తా

- మినీ స్టేడియం నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని మంత్రి రాంప్రసాద్ హామీ
- దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పునః ప్రారంభానికి ఏర్పాట్లు
- రవాణా మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంలో దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణం పూర్తిచేయాలనే సంకల్పంతో ఏపీ యువజన క్రీడల ప్రమాణ శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, దర్శి నియోజకవర్గ నాయకులతో కలిసి సచివాలయంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మి వివరించారు. 2014 టు 2019 మన తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు పూర్తి చేయాలని, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని డాక్టర్ లక్ష్మి విన్నవించారు. గతంలో మన ప్రభుత్వంలో స్థలం కేటాయించడం జరిగిందని కొంత నిధులు కూడా ఖర్చు చేశామని ఆమె వివరించారు. అందుకు అవసరమైన మిగిలిన నిధులను ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా దర్శిలో మినీ స్టేడియం నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరగా అంచనాలతో కూడిన నివేదికలను సిద్ధం చేయాలని, సంబంధిత శాఖ నుండి పూర్తి వివరాలను సేకరించి నిధులు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా నియోజకవర్గ కేంద్రమైన దర్శిలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌లో వసతులు కల్పించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అందుకు అవసరమైన నిధులు ఇవ్వాలని కోరగా వెంటనే చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ లక్ష్మీతోపాటు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మారెళ్ళ వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు బత్తుల శ్రీనాథ్, బద్రి తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా కనకదుర్గ అమ్మవారి ఉత్సవం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పురపాలక సంఘం ఎన్‌ఎస్‌పి కాలనీలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఉత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. కనకదుర్గమ్మ అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో శాకాంబరి దేవిగా అలంకరించారు. ఆలయ పూజారి బాలకృష్ణ ఆచారి కనకదుర్గ అమ్మ వారిని శాకాంబరి దేవిగా ప్రత్యేకంగా అలంకరించి, తెల్లవారు జామున అభిషేక పూజా కార్యక్రమం నిర్వహించి, అనంతరం అమ్మవారిని స్థానిక పురవీధులలో మంగళ వాయిద్యాలతో, భక్తులు అమ్మవారి నృత్యాలతో ఊరేగింపు జరిపారు. పుచ్చల మెట్ట మహిళలు, ఆర్యవైశ్య సంఘం మహిళలు, కురిచేడు రోడ్డు మహిళలు శ్రీ కనకదుర్గ అమ్మవారి కి సారే సమర్పించారు. అనంతరం సారేను మహిళలందరికీ పంపిణీ చేశారు. తదుపరి వచ్చిన భక్తులకు అన్న వితరణ చేశారు.



## ప్రజల గుండెల్లోకి బాబు పాలన

పామూరు, మేజర్‌న్యూస్: నవ్యాంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటూ పాలనను ప్రజల గుండెల్లోకి తీసుకెళ్తున్నారని దాదిరెడ్డిపల్లి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కల్లూరి తిరుపతయ్య అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు ప్రచార కార్యక్రమం గురువారం దాదిరెడ్డిపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ కమిటీ అధ్యక్షుడు కల్లూరి తిరుపతయ్య మాట్లాడుతూ చంద్రబాబు బాబు పాలన అంటే నమ్మకం పనిలో పనితనం మళ్లీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం సంకల్పబద్ధంగా ముందుకెళ్తోంది ప్రతి ఇంటికీ సంక్షేమం తాకేలా సీఎం చర్యలు తీసుకుంటున్నారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బద్ధిపూడి మార్కు, వింజం మధుబాబు, శివయ్య, కోడూరి వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరిదేవి అమ్మవారికి పూజలు

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: బేస్తవారిపేట టౌన్ బీసీ కాలనీ నందు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జన్మదిన వేడుకలు దేవస్థానం అధ్యక్షులు ముప్పూరి రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి అభిషేకం, పంచామృత అభిషేకం, కుంకుమార్చన , మహా మంగళహా రతి, అమ్మ వారికి బోనాలు సమర్పించమైనది. ప్రత్యేక అలంకరణ శాకం బరీ దేవి దర్శనం భక్తులకు ఏర్పాటు అనంతరం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బేస్తవారి పేట టౌన్, ప్రజలు, భక్తులు తదితులు పాల్గొన్నారు.



## 29వ వార్డులో 'సుపరిపాలనలో తొలి అడుగు'



చీరాల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని చీరాల మున్సిపాలిటీ 29 వార్డ్ నందు నిర్వహించిన 'సుపరిపాలనలో-తొలి అడుగు' కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ గత వైసిపి పాలనలో సీఎం జగన్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాడని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ గాడిలో పెట్టారని చెప్పారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలబడాలని కోరారు. గత వైసిపి పాలనలో సీఎం జగన్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టివేశాడని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్, చీరాల మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, 29వ వార్డ్ ఇంచార్జ్ వల్లెపు వేణు, గుంటూరు మాధవరావు, కమిషనర్ అబ్దుల్ రసీద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పామూరులో పోకా సిస్టర్స్ గర్జన

- ఒకరు మెడిసిన్ సీట్ టాపర్... మరొకరు పదో తరగతిలో మండల ఫస్ట్
- పిల్లల విజయం పాఠశాల గర్వకారణం

పామూరు, మేజర్‌న్యూస్: విద్యలో పట్టుదల, క్రమ శిక్షణ ఉంటే గ్రామీణ విద్యార్థులూ జాతీయ స్థాయిలో మెరిలే అవకాశం ఉందనడానికి నుచ్చుపొదకు చెందిన పోకా లోకనాథం కుమార్తెలు నిలువెత్తు ఉదాహరణగా మారారు. పామూరు శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థినులైన పోకా జాహ్నవి, పోకా షణ్ముఖ దీప ఇద్దరూ అరుదైన రికార్డులు సొంతం చేసుకున్నారు. నుచ్చుపొద గ్రామానికి చెందిన పోకా లోకనాథం కుమార్తెలు పోకా జాహ్నవి ఈ సంవత్సరం మెడిసిన్ సీట్‌లో జాతీయ స్థాయిలో 26608వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 856వ ర్యాంకు సాధించి గర్వించదగ్గ గుర్తింపు పొందింది. ఇక 2022-23లో పదవ తరగతిలో 594 మార్కులు సాధించి పామూరు చరిత్రలోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిగా నిలిచింది. అదే తరహాలో ఆమె సోదరి పోకా షణ్ముఖ దీప ఈ విద్యాసంవత్సరం పదో తరగతిలో 593 మార్కులతో మండలంలో మొదటి ర్యాంకు సాధించింది. ఈ ఇద్దరి విజయాలకు శ్రీ చైతన్య హైస్కూల్ యాజమాన్యం గురువారం ఘనంగా సత్కరించింది. పాఠశాల ఉపాధ్యాయులు కిషోర్, శ్రీనివాసులు, ఇతర అధ్యాపకులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జాహ్నవి, దీపలకు శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. పోకా లోకనాథం మాట్లాడుతూ పాఠశాల గురువుల సహకారం, పిల్లల కృషి వల్లే ఈ ఘనత సాధ్యం అయింది. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న నాకు ఇది గర్వకారణం అని అన్నారు.

## ఇన్‌కంటాక్స్‌పై విద్యార్థులకు అవగాహన






ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇన్కమ్ టాక్స్ 166వ దే వేడుకలు స్థానిక ఫేస్ ఎంఆర్ స్కూల్లో ఒంగోలు ఇన్కమ్ టాక్స్ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహిం చారు. స్కూల్ డైరెక్టర్ పి.నాగేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ మేకల దాసు, ఇన్స్పెక్టర్లు ఎం.తిరుపతి స్వామి, సిహెచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు. కార్యక్రమ ంలో విద్యార్థులకు ఇన్కమ్ టాక్స్‌పై అవగాహన కల్పించారు. దేశం అభివృద్ధి పదంలో నడవడానికి ఇన్కమ్ టాక్స్ ముఖ్య భూమికని తెలిపారు. ఆదాయానికి మించి ఇన్కమ్ వస్తున్న ప్రతి పౌరుడు ఇన్కమ్ టాక్స్ ప్రభుత్వా నికి చెల్లించాల్సిన బాధ్యత ఉందన్నారు. వీటి ద్వారా దేశ ఆదాయం పెరిగి దేశం లో రోడ్లు, భవనాలు, పేదలకు ప్రభుత్వ సంక్షేమం, ప్రతి అభివృద్ధి పథకం ఇన్కమ్ టాక్స్ ద్వారానే అమలు అవుతాయన్నారు. నేటి చిన్నారులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి బాధ్యతాయు తంగా ప్రభుత్వానికి ఇన్కమ్ టాక్స్ చెల్లించాలని కోరారు. అనంతరం స్కూలు ప్రాంగణంలో మొక్కలు నాటారు. అదేవిధంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఇన్కమ్ టాక్స్ ఆఫీస్ సూపర్డెంట్లు కే.సురేంద్ర, రమేష్, స్టాఫ్ శిరీష,నితీష్, బిందు, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పి4 లక్ష్యాలు పూర్తి చేయాలి

### - కె. విజయానంద్

సూర్య ప్రతినిధి బాపట్ల: బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్ ల వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పేర్కొన్నారు. గురువారం సాయంకాలం చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ విజయవాడ నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్,సానుకూల ప్రజా దృక్పథం, ఆర్. టి. జి. ఎస్ లెన్స్ పై సూచనలు,సిటీ గ్యాస్ పంపిణీ లో సమస్యల పై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ పాజిటివ్ పర్సెప్షన్ లో భాగంగా మైనింగ్ శాఖ కు సంబంధించి ఇసుక సరఫరా ధరలో మీ సంతృప్తి అనే అంశంపై వచ్చిన ప్రతికూలతపై వర్షాకాలం కారణంగా కృష్ణానది జలాల నుండి 65వేల మెట్రిక్ టన్నుల ఇసుకను వేమూరి నియోజకవర్గంలోని రిచ్ లో నిల్వ చేయటం వలన ధర ఎక్కువ అవుతుందని కలెక్టర్ చీఫ్ సెక్రటరీకి తెలిపారు. అద్దంకి, చీరాల ప్రాంతంలో ఇసుక కొరకు గోడౌన్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ కలెక్టర్‌కు సూచించారు. రెవెన్యూ డివిజన్ అధికారి గంగాధర్ గౌడ్, సిపిఓ షోలెమ్ రాజు, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు పాల్గొన్నారు.





# నిబద్ధతతో బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

## పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి

## గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఐజీ వార్షిక తనిఖీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాల్లో వార్షిక తనిఖీలను గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి గురువారం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ పుష్ప గుచ్ఛమును అందజేసి ఐజీకి సాదరంగా స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ సిబ్బంది గార్డ్ ఆఫ్ హానర్ డ్రిల్ నిర్వహించగా, సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి ఈ డ్రిల్‌ను ఐజి తనిఖీ చేశారు. ఈ వార్షిక తనిఖీలలో గుంటూరు రేంజ్ ఐజి జిల్లా పోలీస్ కార్యాలయంలో సందర్శించి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వివిధ సెక్షన్లు, వివిధ రకాల విధులు నిర్వహించే కార్యాలయ అధికారులు, సిబ్బంది వారి వారి విధులు గురించి అడిగి తెలుసుకున్నారు. వారు నిర్వహించే రికార్డులు, పోలీసు సిబ్బంది అర్జీలు, ఉన్నతాధికారులుతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలు, రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన స్టోర్ ఆర్టికల్స్ వివరాలు మొదలైన వాటిని ఐజీ గారు క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా రికార్డులన్నీ అప్డేట్ గా ఉంచుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇక పోలీసు సిబ్బంది కూడా కొత్త సాంకేతికత పై అవగాహన కలిగి ఉండేలా నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, డిజిటలైజేషన్ ద్వారా పారదర్శకత, సమర్థత పెరిగి ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. సిబ్బంది పిల్లల విద్య, ఉద్యోగాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, ఏదైనా వ్యక్తిగత లేదా విధి సంబంధిత సమస్యలు ఉంటే తెలియచేయాలన్నారు. పోలీసు శాఖ పనితీరు సంతృప్తికరంగా ఉందని ఐజి గారు పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో గుంటూరు రేంజ్ ఐజితో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, అడిషనల్ ఎస్పీ కె. నాగేశ్వరావు, ఒంగోలు డిఎస్పి ఆర్. శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రమణ కుమార్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా పోలీసు కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఎస్సీ,ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సీఐలు విజయకృష్ణ, నాగరాజు, యం. శ్రీనివాసరావు, శ్రీకాంత్ బాబు, సుధాకర్, జగదీష్, షమీముల్లా రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, పోలీస్ సిబ్బంది, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ విద్యకు రారాజుగా 'పేస్'

## బిటెక్ అడ్మిషన్లలో పేస్ ప్రభంజనం

## జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచిన పేస్ ఇంజనీరింగ్ కళాశాల

## అత్యధిక సంఖ్యలో కళాశాలను ఎంచుకున్న విద్యార్థినీ, విద్యార్థులు

## మరోసారి తల్లిదండ్రుల నమ్మకానికి కేరాఫ్‌గా పేస్ విద్యాసంస్థలు

## సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ వెల్లడి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఇంజనీరింగ్ విద్యతో ఒంగోలు పేస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రకాశం జిల్లాలోనే రారాజుగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన బిటెక్ అడ్మిషన్స్‌లో పేస్ ప్రభంజనం సృష్టించింది. అడ్మిషన్స్‌లో ప్రకాశం జిల్లాలోనే పేస్ కళాశాల ప్రథమంగా నిలిచింది. ఎక్కువ శాతం మంది విద్యార్థినీ, విద్యార్థులు పేస్ కళాశాలకు ఎంపిక చేసుకున్నారు. మరో సారి తల్లిదండ్రుల నమ్మకానికి కేరాఫ్‌గా పేస్ విద్యా సంస్థలు నిలిచాయి. ఉన్నతమైన విద్యా బోధనే లక్ష్యంగా ఛైర్మన్ మద్దిశెట్టి శ్రీధర్ సారథ్యంలో ముందుకు సాగుతోంది.

### విద్యార్థుల భవితకు దిక్సూచిగా...

ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు నగర పరిధిలోని పేస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచిగా మారింది. వివిధ రాష్ట్రాల నుండి ఈ కళాశాలలో చదుకునేందుకు వస్తుంటారు. ప్రతీ సంవత్సరం వేల సంఖ్యలో ఈ కళాశాలలో వివిధ కోర్సుల్లో విద్యను అభ్యశిస్తున్నారు. నాణ్యమైన విద్యా భోజన, మెరుగైన వసతులు ఇక్కడ ప్రత్యేకత. అనుభవం కల్గిన అధ్యాపకులతో విద్యా బోధన, నూతన టెక్నాలజీతో ఉన్న ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, హాస్పటల్ వసతి వంటి వాటిల్లో కళాశాల యాజమాన్యం రాజీపడదు. అందుచేతనే వివిధ రాష్ట్రాల నుండి చదువుకునేందుకు విద్యార్థినీ విద్యార్థులు పేస్‌ను ఎంచుకుంటారు.

### అడ్మిషన్స్‌లో ప్రథమస్థానం...

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈఏపి సెట్ కన్వీనర్ కోటా సీట్లు కేటాయింపులో జిల్లాలో పేస్ కళాశాల టాప్‌లో నిలిచింది. ప్రకాశం జిల్లాలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలపై పైచేయి సాధించింది. మొత్తం కళాశాలకు 1090 సీట్లు ఉండగా, వాటిలో 938 సీట్లు ఫిల్ అయ్యాయి. విద్యార్థినీ, విద్యార్థులు ఎక్కువ శాతం కౌన్సిలింగ్ పేస్ ఇంజనీరింగ్ కళాశాలను ఎంచుకున్నారు. దీంతో బిటెక్ అడ్మిషన్స్‌లో జిల్లాలో పేస్ ప్రథమ స్థానంలో నిలిచింది. తల్లిదండ్రుల నమ్మకానికి కేరాఫ్‌గా పేస్ విద్యాసంస్థలు మరో సారి నిలిచాయి.

### తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం: పేస్ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్

బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఈఏపీ సెట్ కన్వీనర్ కోట సీట్లు కేటాయింపులో మరోసారి పేస్ ఇంజనీరింగ్ కళాశాల అడ్మిషన్స్‌లో ప్రభంజనం సృష్టించింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఈ 2025 సంవత్సరంలో ఈ ఏపి సెట్‌లో పేస్ కాలేజ్‌ని ఆప్షన్‌గా ఎంచుకున్న ప్రతి విద్యార్థికి విద్యార్థినికి వారి తల్లిదండ్రులకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మా కళాశాలపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎప్పటిలాగే నిలబెట్టుకుంటామని అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, నైపుణ్య శిక్షణ తరగతులు మొదటి సంవత్సరం నుంచి ప్రారంభించి అత్యధిక ప్యాకేజీతో ఉద్యోగాలని కల్పిస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలియజేశారు.

# నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలి: జెసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని పొగాకు కొనుగోలు కేంద్రాల వద్ద నల్లబర్లీ పొగాకు రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, జిల్లా స్థాయి పొగాకు కొనుగోలు కమిటీ సభ్యులతో సమావేశమై నల్లబర్లీ పొగాకు కొనుగోలుపై సమీక్షించి పలు అంశాలను ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, నల్లబర్లీ పొగాకు రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా



చర్యలు తీసుకోవాలన్నారు. నల్ల బర్లీ పొగాకు పండించే చిన్న, సన్న కారు రైతులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 10 వ తేదీ వరకు రీ షెడ్యూల్ చేయడం జరిగిందని, అందుకనుగుణంగా పొగాకు రైతుల నుండి మార్క్ ఫెడ్ ద్వారా నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. తొలి విడతలో ఒక రైతు వద్ద నుండి 2 మెట్రిక్ టన్నులు గాని లేదా 20 క్వింటాళ్ళు గాని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీచేసిందన్నారు. కొనుగోలు ప్రక్రియ తక్కువ క్వింటాళ్ళు నుండి ఎక్కువ క్వింటాళ్ల కలిగిన రైతు నుండి ఆరోహణ క్రమంలో 20 క్వింటాళ్ల కు మించకుండా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రకాశం జిల్లాకు 800 మెట్రిక్ టన్నుల పొగాకు కొనుగోలుకు అనుమతివ్వగా, ఇప్పటివరకు జిల్లాలో 5.64 కోట్ల విలువ గల 677 మెట్రిక్ టన్నుల పొగాకును 245 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. నల్ల బర్లీ పొగాకు రైతులు నష్ట పోకుండా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పొగాకు రైతులకు మేలు చేకూరేలా పొగాకు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని తెలిపారు. ఈ సమావేశంలో మార్క్‌ఫెడ్ డిఎం హరిక్రిష్ణ, జిల్లా సహకార శాఖాధికారి ఇందిరా దేవి, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెటింగ్, లీగల్ మెట్రాలాజి శాఖ అధికారులు, ఎస్‌డబ్ల్యూసి సిడబ్ల్యూసి మేనేజర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యకాదర్శి కె. విజయానంద్ పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి, పీ-4 అమలు, డాక్యుమెంట్స్ అప్ లోడ్, ప్రాజెక్ట్స్ భూ సేకరణ తదితర అంశాలపై




వివిధ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక పంపిణీ, పేదలకు గృహ నిర్మాణం, విద్యుత్ సరఫరా, తదితర సేవలలో ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించి ఆయా సేవల పట్ల ప్రజలు సంతృప్తి స్థాయిని మరింత పెంచేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. విద్యుత్ పంపిణీలో ఓల్టేజ్ వంటి ఎటువంటి సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవిన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లాపరిషత్ సీఈఓ చిరంజీవి, డిఎస్ ఓ పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో ఎంతో అభివృద్ధి: ఎమ్మెల్యే బిఎన్

ఎస్.ఎన్.పాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడులో సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటి ఇంటికి తెలుగుదేశంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ గురువారం పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, పెద్దకొత్తపల్లి సొసైటీ చైర్మన్ మండవ హరిప్రసాద్ రావు, సర్పంచ్ శిల్ప సౌందర్య, మాజీ సర్పంచ్ మండవ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ దాసరి రమేష్, నియోజకవర్గ సలహాదారులు మండవ జయంత్ బాబుగారు, పోతినేని శ్రీనివాసరావు, గోరంట్ల చిరంజీవి, మందపల్లి శ్రీనివాసరావు, గట్టినేని అయ్యన్న, పిఎస్ఆర్, దగ్గినేని నరసింహారావు, ముప్పా రవీంద్ర తదితరులు



పాల్గొన్నారు.

ఒంగోలులో మంగమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ కార్యాలయంలో పేర్నమిట్టకు చెందిన కైల సుబ్రహ్మణ్యంకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2.48 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కును గురువారం అందజేశారు.

సూర్య నేటి దినపత్రిక www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## గ్రామ పార్టీ అధ్యక్షులుగా అట్ల వెంకటరామిరెడ్డి

పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్ల పాలెం వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షులుగా అట్లా వెంకటరామిరెడ్డి ని ఎన్నుకున్నారు. వైఎస్ఆర్సిపి మండలపార్టీ అధ్యక్షుడు ఉయ్యూరు లీలా శ్రీనివాస్ రెడ్డి గురువారం రెడ్ల పాలెం లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి ఆట్ల వెంకటరామిరెడ్డిని వైఎస్ఆర్సిపి గ్రామ పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గ్రామంలో అందరితో కలిసి బలోపేతం చేయాలని ఆయన సూచించారు. నూతన అధ్యక్షుని ఆయన ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొలగాని సుబ్బారావు, వైస్ ఎంపీపీ కృపానందం, వైస్ సర్పంచి తిరుమలరెడ్డి, మధుసూదన్ రెడ్డి కేశవ గ్రామ పెద్దలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు నాణ్యత ప్రమాణాలు, తేమశాతం పాటించాలి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: రైతులు పొగాకు గ్రేడింగ్‌లో నాణ్యత ప్రమాణాలు,తేమశాతం పాటిస్తే మంచి ధరలు వస్తాయని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్నా తెలిపారు. మండలంలోని చిన్నగంజాం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో చింతగుంపల పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించిన పొగాకు కొనుగోలు కేంద్రన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్నా, మార్క్ ఫైడ్ డిఎం కరుణశ్రీ, మండల రెవెన్యూ అధికారి ప్రభాకర్, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఆకస్మికంగా సందర్శించి కోనుగోలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మార్క ఫైడ్ డిఎం కరుణశ్రీ, మాట్లాడుతూ ప్రతి రైతు దగ్గర వున్న చివరి అకు వరకు కోనుగోలు చేస్తామని ఏవరు అధైర్యపడోద్దాన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్నా, మార్క ఫైడ్ డిఎం కరుణశ్రీ, మండల రెవెన్యూ అధికారి ప్రభాకర్, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, మార్క ఫైడ్ మర్కిటింగ్ అధికారి వెంకట్, చింతగుంపల కోపరేటివ్ సొసైటీ సిఇఓ చంద్రశేఖర్, నాగబాబు పాల్గొన్నారు.





## పాఠశాలలు డిప్యూటీ డీఈఓ తనిఖీ

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబివిలను డిప్యూటీ డీఈఓ ఎమ్.శ్రీనివాసులు రెడ్డి, సమగ్ర శిక్ష జిసిడిఓ హేమలతలు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం తిని రుచి చూశారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలు పరీక్షించారు. ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్ దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే విద్యాశక్తి కార్యక్రమం అమలును పరిశీలించారు. విద్యార్థుల నోట్ బుక్స్, వర్క్ బుక్స్, టీచర్స్ బుక్స్ చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు జి.పెద్దిరాజు, యువి నారాయణ రెడ్డి, రాజాల కొండారెడ్డి, డి.రామిరెడ్డి, జి.సంజీవి, ప్రధానోపాధ్యాయురాలు కె.విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ల జైలు: ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి




కనిగిరి, మేజర్‌న్యూస్: బాల్యవివాహాలు లేని జిల్లాగా రూపుదిద్దడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కనిగిరి ఆర్‌డిఓ కేశవర్ధన రెడ్డి పిలుపునిచ్చారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం ప్రాంగణంలో బంగారు బాల్యం కమిటి, సార్డ్ సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు-బాలల అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ బాల్యవివాహాలను చేసిన, ప్రోత్సహిం చిన వారికి రెండేళ్ల జైలు, రూ.లక్ష జరిమానా విధించడం జరుగుతుం దన్నారు. పిల్లల అక్రమంగా రవాణా చేయడం అనేది తీవ్రమైన నేరమని ఇది వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ అన్నారు. తహశీల్దార్ ఎ.వి.రవి శంకర్ మాట్లాడుతూ ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నా, బాలల అక్రమ రవాణా జరుగుతున్నట్లు అనుమానం వచ్చినా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 100, 112కు కాల్ చేయాలని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పిల్లి రమణారెడ్డి, టీడీపి పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, ఏరువారి పల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## జక్రయ్య కుటుంబానికి రూ.30వేలు ఆర్థిక సాయం



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండలం చిన్న ఉమ్మనపల్లి గ్రామానికి చెందిన వైసీపీ వార్డు మెంబెర్ కొండెపోగు జక్రయ్య కిడ్నీ సమస్యతో మరణించిన విషయం తెలుసుకొని ఆయన కుటుంబాన్ని పరామర్శిం చి ఆయన కుమార్తెకు రూ.20వేలు, అదే గ్రామానికి చెందిన కొండెపోగు జాలయ్య కుమారుడు కొండేపోగు వెంకటయ్య రైలు ప్రమాదంలో తలకు, కాళ్ళకి గాయలైన విషయం తెలుసు కొని ఆయన పరామర్శించి రూ.10వేలు, ఇద్దరికీ కలిపి మొత్తం రూ.30వేలు కనిగిరి నియోజకవర్గం వైయస్ ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, సర్పంచ్ కత్తి రాజారావు, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీనివాసులు యాదవ్, నాలి వెంకటేశ్వర్లు, తెల్లగడ్డం వెంకట్రావు, కుమ్మరి గరటయ్య, కొదమల జక్రయ్య, సర్పంచ్ కొద మల ప్రసాదు, పరిసిపోగు బెంజి, కొండేపోగు జయన్న, కనక వెంకయ్య, బాలరంగయ్య, ఈర్ల బాలరాజు, ఈర్ల వెంకట సుబ్బయ్య, ఆరుబండ్ల వెలుగొండయ్య, ఆరు బండ్ల వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా సంఘాలకు స్త్రీనిధి రుణాలు మంజూరు




కొండేపి, మేజర్‌న్యూస్: 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొండపి మండలంలోని డ్వాక్రా సంఘాలకు 15 కోట్ల వరకు స్త్రీ నిధి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని స్త్రీ నిధి జోనల్ స్థాయి అధికారి డిజియం ఉమామహేశ్వర రావు అన్నారు. గురువారం కొండపి మండల డిఆర్ డిఎ వెలుగు కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజె క్టు మేనేజర్ బి.గోపీనాథ్ అధ్యక్షతన మండలంలోని వివోఏలకు గ్రామ సంఘ అధ్యక్షతన అధ్యక్షులకు సమావేశం జరిగింది. ఈ సమావేశనకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనిధి జోనల్ స్థాయి అధికారి ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ స్త్రీ నిధి విభాగంలో జిల్లాలో మొత్తం 38 మండలాల్లో కొండేపి మండలం పనితీరు 5 స్థానంలో ఉన్నదని ఎపియం గారిని సిబ్బందిని విఓఎలను అభినందించి ఈ పని తీరును కొనసాగిస్తూ ఇంకా అభివృద్ధి చేసుకొనుటకు మండలంలో సిబ్బంది వివోఏలు పనిచేయాలని సూచించారు. శ్రీనిధి రుణాలు విడుదల, రికవరీ శాతం బాగా ఉన్నందున వాస్తవానికి మండలానికి 8 కోట్లు టార్గెట్ అయితే ఈ మండల పనితీరు బాగా ఉన్నందున 15 కోట్ల వరకు పెంచి రుణాల విడుదల అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యంయస్ కార్యవర్గ సభ్యులు కామేశ్వరి, సెక్రెటరీ బొద్దులూరి సుభాషిణిలు, సిసిలు డి.మల్లికార్జున రావు, కృష్ణారెడ్డి, గోవిందమ్మ, రమణమ్మ, కోటేశ్వరమ్మ, మండలంలోని అన్ని గ్రామాల ఓబి సభ్యులు, విఓఎలు పాల్గొన్నారు.

## అద్దె భవనాలలో ప్రభుత్వ కార్యాలయాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఎన్నో సంవత్సరాల నుండి చీమకుర్తిలోని పలు ముఖ్య కార్యాలయాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. గతంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాని కి కొత్త భవనం నిర్మాణం మద్యలోనే ఆగింది. తిరిగి మరలా పట్టించు కొన్న వారు లేరు.. అలాగే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎన్నో ఏళ్లుగా అద్దె భవనంలో నడుస్తూ ఉంది.స్వంత భవనం నిర్మాణం దిశ గా పట్టించు కొన్న వారు లేరు. డిపార్ట్మెంట్ వారు కూడా....ఇంకా పట్టణంలో ఉన్న అర్బన్ క్లినిక్ కు స్వంత భవనం లేక అద్దె ఇంట్లో కాలం గడుపు తున్నారు. గెలాక్సీ సిటీగా పేరున్న చీమకుర్తి పలు కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడం గమనార్హం.





## పంచాయతీలలో పారదర్శకత తప్పనిసరి



పామూరు, మేజర్‌న్యూస్: పంచాయతీ వ్యవస్థలో పారదర్శకంగా పనిచేయాలని ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య తెలిపారు. గురువారం పామూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ బంగారు కుటుంబాల ఎంపిక, పంచాయతీ అభివృద్ధి సూచిక, సమాచార హక్కు చట్టం విషయంలో కార్యదర్శులు బాధ్యతాయుతంగా పారదర్శకంగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.



## కొనిదెనలో సామాజిక తనిఖీ బృందం

బల్లికురవ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు డైరెక్టర్ జి.శ్రీకాంత్ పర్యవేక్షణలో బల్లికురవ మండలం కొణిదెన గ్రామ పంచాయతీలో సామాజిక తనిఖీ బృందం ఐఇసి, ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ బృందం ద్వారా ఉపాధి శ్రామికులకు ఉపాధి హామీ పథకం హక్కులు, రాజీలేని అంశాలు, ఎంపిక చేయబడిన పనులు, సామాజిక తనిఖీ గురించి గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఎస్ఆర్పి ఏ.విజయ భాస్కర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ప్రజల్లోకి మరింత లోతుగా తీసుకు వెళ్లి 100 రోజులు పని కల్పించాలని, జీవనోపాధిని మెరుగు పరచుకోవాలని కూటమి ప్రభుత్వం అందిస్తున్న మద్దతును, పెరిగిన వేతనాలను వివరించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సీనియర్ నాయకులు చెరుకూరి ఆంజనేయులు, గుంజి సుబ్బారావు, ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి, సర్పం చ్ లేపాక్షి, పంచాయతీ సెక్రటరీ వెంకట సుబ్బారావు, గ్రామపెద్దలు, ప్రజలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, డిఆర్పీలు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లోకి చంద్రబాబు పాలన



పామూరు, మేజర్ న్యూస్: టీడీపీ పాలనపై ప్రజల్లో విశ్వాసం మరింతగా పెరుగుతుందని తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు మెంటా నరసింహారావు అన్నారు. గురువారం ఆయన నేతృత్వంలో పట్టణంలోని 280 బూత్ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికీ కరపత్రాలు పంపిణీ చేశారు.

## క్షయ వ్యాధి నివారణపై అవగాహన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక రామ్ నగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం క్షయ వ్యాధి నివారణ పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాధి నివారణకు తీవ్ర స్థాయిలో కృషి చేయాలని క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ శ్రీవాణి, అర్బన్ పి ఎస్ సి వైద్యాధికారులు డాక్టరు బేబి, డాక్టర్ శైల తెలిపారు. టీబి పేషెంట్లకి భోజనం పార్సిల్ ఇవ్వడం జరిగింది. దీనికి సహకరించిన వారు అమ్మ క్యాటరింగ్ వేల్లంపల్లి రంగారావు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ బాల పరుశురాం, ఫార్మసిస్టు వలి, సూపర్వైజర్ భారతి గారు, ఏఎన్ఎం లక్ష్మి , నిర్మల, జిఎన్ఎమ్ శివ, కోటి,సిబ్బంది గోపి పాల్గొనడం జరిగింది.

# విశ్వసనీయతకు నిదర్శనం సుపరిపాలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ సంక్షేమ సుపరిపాలన విశ్వసనీయతకు నిదర్శనమని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, నాయకులు అన్నారు. టిడిపి అధిష్ఠానం పిలుపుమేరకు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో గురువారం మండలంలోని పెదగోగులపల్లె, వెంగనగుంట గ్రామాల్లో మండల టిడిపి సీనియర్ నాయకులు పునుగుపాటి రవికుమార్ అధ్వర్యంలో సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అదేవిధంగా ఎన్నికల హామీల అమలు తదితర విషయాలపై టిడిపి అధి ష్టానం ముద్రించిన కరపత్రాలు ప్రజలకు అందించి కూటమి ప్రభుత్వ సుపరిపాలన వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం సాధ్యమని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ ప్రజా సంక్షేమ సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం విశ్వసనీయతకు నమ్మకానికి మారుపేరుగా పరిపాలన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బొమ్మన బోయిన వెంగయ్య, పునుగుపాటి రవికుమార్, కామన బోయిన వెంకట స్వామి (సర్పంచ్), మోహన్, కె.వెంకటకొండయ్య, శేఖర్, జి.చెన్నయ్య, మల్లికార్జున, పి.వెంకటేశ్వర్లు, కె.సత్యనారాయణ, కె.బాలగురవయ్య, నారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు బ్రదర్స్, కె.శ్రీరాములు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## అద్దంకివారిపాలెంలో పొలం పిలుస్తోంది

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అద్దంకివారిపాలెం గ్రామంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. లక్ష్మి మాట్లాడుతూ రైతులు ఎరువులు వాడే సమయంలో నత్రజని, భాస్వరం, పొటాష్, కలుపు మందులు ఎప్పుడెప్పుడు ఎలా వాడాలో తెలిపారు. అనంతరం బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం. ఉషాతో కలసి గ్రామంలోని పొలాలు క్షేత్ర సందర్శన చేసి, వరి నారుమళ్ళు, పచ్చిరొట్ట పైర్లు పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు కె. నాగశ్రీనివాసరావు, కె. వంశీకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు వై. దివ్య, రైతులు పాల్గొన్నారు.



## దోమల నిర్మూలనకు యాంటీ లార్వల్ ఆయిల్ స్ప్రే

రేపల్లె, మేజర్‌న్యూస్: దోమల నివారణ కొరకు పట్టణంలో మురుగు కాల్వలలో యాంటీ లార్వల్ ఆయిల్స్ స్ప్రే చేయిస్తున్నట్లు మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా ఉండుటకు పగలు మురుగు కాల్వలలో తైవాన్ స్ప్రేయర్ల ద్వారా ఎబెట్ అనే ఆయిల్ ను స్ప్రే చేయించడం, రాత్రి పూట ఫాగింగ్ చేయించడం జరుగుచున్నదని వివరించారు. ప్రజలు చెత్త, చెదారములను మురుగు కాల్వలలో వేయకుండా, మురుగునీరు పారే విధంగా సహకరించాలని, తద్వారా దోమల నిల్వలను అరికట్టవచ్చునని కమీషనర్ పేర్కొన్నారు. యాంటీ లార్వల్ ఆయిల్స్ స్ప్రేయింగ్ ను శానిటరి ఇన్స్పెక్టర్ ఏ. రామచంద్రరావు, 17 వ వార్డు కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ, రిటైర్డ్ టీచర్ కొండపల్లి వెంకటేశ్వరరావు, శానిటరి సెక్రటరీలు యం. సురేంద్ర, వై. నాగమల్లేశ్వరావు, ఏ. జ్యోత్స్నలు పర్యవేక్షించారు.

## సీతారాంపురంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం ఉన్నత పాఠశాల నందు జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఆడ ఎడిస్ దోమ కాటు ద్వారా వస్తుందని తెలియచేశారు. ఇంటి లోపల, పరిసరాలలో నీటి నిల్వలు ఉన్న చోట దోమలు అధికంగా పెరుగునని అన్నారు. డెంగ్యూ లక్షణాలలో తీవ్రమైన జ్వరం, కండరాలు నొప్పులు, చర్మంపై ఎర్రటి దద్దుర్లు, వికారము, వాంతులు ఉంటాయని అన్నారు. రక్త పరీక్ష ద్వారా వ్యాధిని నిర్ధారణ చేయ వచ్చు దీనికి ప్రత్యేక చికిత్స లేకపోయినా వైద్యులు సూచన మేరకు తగిన చికిత్స తీసుకోవడం అవసరమని అన్నారు. నివారణ చర్యలు తోటి డెంగ్యూ వ్యాధిని నియంత్రించవచ్చు అన్నారు. ఇంటి పరిసరాలలో శుభ్రంగా ఉంచాలని నీటి నిల్వల మీద మూతలు ఉంచాలని, ఫ్రిజ్లు, పూల కుండీలు పాత టైర్లు వాడకంలో లేని వస్తువుల్లో నీరు నిలవ లేకుండా పరిశీలించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ డెంగ్యూ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ లెప్రసీ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.పద్మావతి, బొప్పరాజు వెంకట సుబ్బారావు, కె.వి.రవికాంత్, విశ్వజ్యోతి, సిహెచ్ఓ కొండారెడ్డి, ఆశా కార్యకర్త బాల చెన్నమ్మ పాల్గొన్నారు.



## వినియోగదారులకు నాణ్యమైన మద్యం

నగరం, మేజర్‌న్యూస్: మద్యం వినియోగదారులకు నాణ్యమైన మద్యం సరఫరాకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఎక్కడైనా కల్తీ మద్యం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ అన్నారు. స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో మద్యం దుకాణాల లైసెన్స్‌దారులు, నౌకరునామాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లిక్కర్ బాటిల్స్ విక్రయించే సమయంలో బాటిల్ కాలపరిమితి పరిశీలించాలని, కాలపరిమితి దాటిన బాటిల్ అమ్మితే చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మద్యం సమాచారం తెలిసిన వారు కంట్రోల్ రూం నెం.14405 లేక స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ నెం. 949045559లకు సమాచారం ఇవ్వాలని, అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సమావేశంలో మద్యం దుకాణాల లైసెన్స్‌దారులు, నౌకరు నామాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సజ్జావారిపాలెంలో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసికొన్న ఉదంతం ఈ ప్రాంతంలో సంచలనంగా మారింది. పోస్టాఫీసులో ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యేందుకు ప్రకాశం జిల్లా, చిన్నగంజాంకు చెందిన కుక్కల నర్సింహారెడ్డి (21) తన స్నేహితులు పవన్, రామకృష్ణలు సజ్జావారిపాలెంలో ఉన్నందున వారి వద్దకు వచ్చాడు. పక్క ఇంటివారి చెట్టు కొమ్మల విషయమై అతని స్నేహితుల మధ్య గొడవ జరిగింది. అతని స్నేహితులు ఇంట్లోలేని సమయంలో మనస్థాపం చెంది క్షణికావేశంలో ఇంటి ముందున్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి ఏడుకొండలురెడ్డి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ భార్గవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం, సంజీవరాయునిపేట గ్రామ పర్యటన అనంతరం, అదే గ్రామానికి చెందిన మాధవ శ్రావణి తేజస్వినికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.24,001లు సియంఆర్ఎఫ్ చెక్కును వారి భర్తకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అందచేశారు.

## పేదరాకాన్ని అధిగమించాలి: ఎంపిడివో



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: పేదరికం లేని సమాజ ఆవిష్కరణ కోసం పీ-4 పథకంలో ప్రతి ఒక్కరూ మార్గదర్శకులుగా నిలిచి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. గురువారం మండలంలోని వెలుగు కార్యాలయంలో వెలుగు సిబ్బంది, వెలుగు యానిమేటర్స్, డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో పీ-4 పథకంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతున్న కుటుంబాలకు పలు రకాలుగా చేయూతనిచ్చి పేదరికం నుండి ఆయా కుటుంబాలు అధిగమించే విధంగా చూడడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. ఈ దిశగా చేయూత అవసరమైన కుటుంబాలు మండలంలో 1200కు పైగా కుటుంబాలను గుర్తించినట్లు ఎంపీడీవో తెలిపారు. పీ4 పథకంపై డ్వాక్రా మహిళలు వెలుగు యానిమేటర్స్ సచివాలయ సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, వెలుగు ఏపీఎం జీవరత్నం, వెలుగు సీసీలు, పంచాయితీ వెలుగు యానిమేటర్స్, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ నేతలతో ఆర్డీవో సమీక్ష

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలతో రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు సమీక్ష నిర్వహించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా విషయంలో అధికారులు రాజకీయ పార్టీ నేతలు సమన్వయతో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మార్వో గోపికృష్ణ, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, గూడూరి శివరాం ప్రసాద్, బాబురావు, దుడ్డు సైమన్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణకు భారీ ఏర్పాట్లు




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గటిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు టిడిపి నాయకులు సభ ఏర్పాట్లను పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం ఆవిష్కరణకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో భారీగా నిర్వహించేలా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నెల 26 శనివారం ఉదయం ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి. గూడూరి ఎరిక్షన్ బాబు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున్ రెడ్డి, తెలుగుదేశం సొసైటీ చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి, వల్లపునేని కాశయ్య, ఎస్.కె.మాబు, మాజీ సర్పంచ్ వెచ్చ హరి గోపాల్, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, ఎస్.కె.మంజూరు, దేసు నాగేంద్రబాబు, రావికింది నరసింహారావు, దేవయ్య, చిన్న దోర్నాల సర్పంచ్ వెంగల్ రెడ్డి, తాతి రెడ్డి, కర్రెవుల రాజేంద్ర, ఎలకపాటి చెంచయ్య, కటికల దానం, కటికల శ్రీనివాసులు, రామ్‌శెట్టి కృష్ణ, నాయకులు ఈ ఏర్పాట్లను పరిశీలించారు.



## అనగాని శ్రీనివాసమూర్తి మరిన్ని పదవులు చేపట్టాలి

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన అనగాని శ్రీనివాసమూర్తి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సందర్భంగా పలువురు నేతలు అభినందనలు తెలిపారు. గురువారం తోటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మాట్లాడుతూ శ్రీనివాసమూర్తి మరిన్ని పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షిస్తూ సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దున్నా సంగీతరావు, మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు విచారపు రాఘవయ్య, మాజీ సర్పంచ్ అనగాని శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.



## నాయకత్వ లక్షణాలతో విద్యార్థులు ఆదర్శంగా నిలవాలి

### నారాయణ సిఓ, ఒలింపియాడ్ స్కూలులో 'ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ'లో సిఐ విజయ్‌కృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: పాఠశాల స్థాయి నుండి విద్యార్థినీ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని సమాజంలో బాధ్యతయుతంగా నడవాలని సిఐ విజయ్‌కృష్ణ ఉపదేశించారు. నగరం లోని లాయర్‌పేట నారాయణ సిఓ, ఒలింపియాడ్ స్కూలులో జరిగిన స్కూల్ ఇన్వెస్టిట్యూర్ సెర్మనీలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు.



ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్‌వలి, ప్రకాశం స్కూల్స్ ఏజీఎం నర్రావుల పెద్దిరెడ్డి, జిల్లా ఆర్‌ఎస్‌టి జీవన్ పాల్గొని స్కూల్ ఎలక్షన్లో గెలుపొందిన వారికి నాయకత్వపు బ్యాడ్జీలను వారి విధి నిర్వహణ గురించి తెలియపరిచారు. సిఐ టి.విజయ్‌కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవా దృక్పథంతో విద్యార్థులు కలిగి ఉండాలని అప్పుడే వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, చెడు వ్యసనాల నుంచి దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా నారాయణ ఎలైట్ క్లబ్ ద్వారా విద్యార్థులకు ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధికి నారాయణ విద్యాసంస్థలు ఎంతగానో దోహదపడుతున్నాయని ప్రిన్సిపల్ నాగూర్‌వలి తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



## ఓవర్ లోడు వద్దంటూ టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ ధర్నా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రవాణా శాఖ, పోలీఉ శాఖ ఆదేశాల మేరకు చీమకుర్తి కంకర మిల్లుల నుండి బయటకు వెళ్లే టిప్పర్లకు కంకర, డస్ట్ ఓవర్ లోడింగ్, రవాణా చేయవద్దంటూ ఒంగోలు టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేర్నమిట్ట వద్ద టిప్పర్ ఓనర్స్ ధర్నా నిర్వహించారు. ఒంగోలు టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టిప్పర్లకు పాసింగ్ లోడుల వరకే రవాణా చేసుకోవాలని కోరారు. చీమకుర్తి నుండి ఓవర్ లోడ్‌తో వెళ్తున్న టిప్పర్లను ఆపి అవగాహన కల్పించారు. ఈ ధర్నాలో టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆకుల మోహనరావు, ఆంజనేయులు, కందుకూరి వేణుగోపాల్, లగడపాటి రవి, దద్దాల కోటేశ్వరరావు, పి. ధనుంజయ్, తదతరులు పాల్గొన్నారు.

## 'పి4'లో కాంట్రాక్టర్లు ముందుకు రావాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేదరికం లేని సమాజాన్ని రూపొందించటంలో కాంట్రాక్టర్లు కూడా కలిసి రావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఇందుకోసం పీ4 పథకంలో 'మార్గదర్శకులు'గా నిలవాలని కోరారు. రహదారులు – భవనాలు, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో పనులు చేపట్టే కాంట్రాక్టర్లతో గురువారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పీ–4 పథకం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ ప్రతినిధులకు జడ్పీ సీఈవో చిరంజీవి ఈ సందర్భంగా వివరించారు. అనంతరం సమాజంలో అభివృద్ధిపరంగా పైస్థాయిలో ఉన్న 10 శాతం ప్రజలు, కిందిస్థాయిలో పేదరికంతో బాధపడుతున్న 20 శాతం కుటుంబాలకు పలు రకాలుగా చేయూతనిచ్చి పేదరికాన్ని ఆయా కుటుంబాలు అధిగమించేలా చూడడమే ఈ పథకం ఉద్దేశమని




కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా చేయూత అవసరమైన కుటుంబాలు మన జిల్లాలో 74 వేలకు పైగా ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిని 'బంగారు కుటుంబాలు'గా పేర్కొంటున్నట్లు చెప్పారు. ఆయా కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచే వారిని 'మార్గదర్శకులు' అని పేర్కొంటున్నట్లు తెలిపారు. ఆయా అవసరాలను, కుటుంబాలను సచివాలయ సిబ్బంది ద్వారా ఇప్పటికే గుర్తించామన్నారు. పేద కుటుంబాల్లోని పిల్లలను చదివించడం, ఆయా కుటుంబాలకు అవసరమైన జీవనోపాధి కల్పనకు శక్తి మేరకు కృషి చేయటం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నావారికి వైద్యం కోసం చేయూతనివ్వటం, అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి లభించాల్సిన సంక్షేమ పథకాల ప్రయోజనం ఆయా కుటుంబాలకు దక్కనప్పుడు ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లి లబ్ధి కలిగేలా చూడటం వంటి సహాయం చేయవచ్చని చెప్పారు. ఈ సమావేశాలలో జడ్పీ సీ.ఈ.వో చిరంజీవి, సీ.పీ.వో స్వరూప రాణి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ బాల శంకరరావు, ఇరిగేషన్ ఎస్.ఈ.వరలక్ష్మి, ఆర్అండ్‌బి. ఎస్.ఈ రవి నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి తమ వంతుగా సహకారం

### బిఎస్ఎం జడ్పీ హైస్కూలులో ఉచిత నోటు పుస్తకాలు పంపిణీలో డాక్టర్ చాపల వంశీకృష్ణ దంపతులు





కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కొత్తపట్నంలోని బిఎస్ఎమ్ జడ్పీ హై స్కూల్‌లో గురువారం నోటు పుస్తకాలు పంపిణీ జరిగింది. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చాపలవంశీకృష్ణ మాట్లాడుతూ కొత్తపట్నం, ఒంగోలు మండలంలోని ఎంపిక చేసిన గవర్నమెంట్ స్కూల్లో చదివే విద్యార్థులందరికీ ఉచితంగా నోట్బుక్స్ పంపిణీ చేస్తున్నామని తెలియ జేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తపట్నం మండలం విద్యాశాఖ అధికారి –1, విద్యాశాఖ అధికారి – 2 పాల్గొన్నారు. కొత్తపట్నం మండలం విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ డాక్టర్ చాపల వంశీకృష్ణ వైద్యరంగంతో పాటు విద్యారంగం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, ఎంతోమంది ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని ఘనంగా సత్కరించుకుంటున్నారని తెలియజేశారు. తనలాగే తన ఊరు పిల్లల కూడా బాగా చదువుకొని, అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షతో వారికి ఉచిత పుస్తకాలు, ఉచిత బస్సు పాసులు కల్పించడం, అలాగే విద్యార్థులతో పాటు వారి కుటుంబ సభ్యులకు శ్రీరామ్ ఆరోగ్య రక్ష కార్డులను ఇచ్చి ఉచితంగా వైద్యం అందజేస్తున్నారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ చదువు మనలో ఆత్మవిశ్వాసం పెంచుతుందని, మనిషిని అజ్ఞానంలో నుండి జ్ఞానం మార్గంలోకి నడిపించే ఏకైక సాధనం చదువు అని తెలియ జేశారు. చదువు ఒక మనిషిని కాదు ఒక కుటుంబాన్ని, ఒక సమాజాన్ని ఒక దేశాన్ని మార్చగల శక్తి కలది అని అన్నారు. గత విద్యాసంవత్సరంలో మెరిసిన టాపర్ విద్యార్థుల ఫోటోలు, ఉత్తమ ఉపాధ్యాయులు, గ్రామంలోని మొదటి తరం విద్యావంతులు, గ్రామాభివృద్ధికి కృషి చేసిన వారి ఫోటోలు నోట్‌బుక్స్‌పై ముద్రించబడి, రాబోయే తరాల విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రసూతి, స్త్రీ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంతకుమారి, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలను అగ్రగామిగా నిలబెడతాం

### ఈతముక్కల జడ్పీ పాఠశాల నూతన ముఖద్వారం ప్రారంభించిన డిఈవో కిరణ్‌కుమార్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు పూర్వ విద్యార్థుల సహకారం ఉంటే పాఠశాలను జిల్లాలో అగ్రగామిగా నిలబెడతామని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల నిర్మించిన పాఠశాల ముఖ ద్వారాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెంచు పున్న య్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో చదివి మర్చిపోకుండా సేవ చేయడానికి పూనుకోవడం మంచి పని అన్నారు సమాజానికి మంచి చేస్తే తిరిగి మనకు మేలు చేస్తుందని తెలిపారు పాఠశాలలో వైజ్ఞానిక ఆధ్యాత్మిక వికాసంతో పాటు సౌందర్యాత్మకం పిల్లల్లో నెలకొల్పాల న్నారు. మానవ వనరులు ఎక్కడ ఉంటే ఆ దేశం బాగుపడుతుందని పాఠశాలలు బాగు చేస్తే సమాజమే బాగుపడుతుందని తెలిపారు. 1973–78 పూర్వ విద్యార్థులు పాఠ శాల ముఖద్వారం రెండు లక్షలతో నిర్మించడం జరిగిందని వారిని అభినందించారు. పూర్వ విద్యార్థి



దాసరి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 1985లో సర్పంచ్‌గా ఎంపికై ఈత ముక్కల్లో ప్రతి కాలనీలో పాఠశాల లను ఏర్పాటు చేశామన్నారు. 1995 తర్వాత వాయల మోహన్‌రావు ఈత ముక్కలలో అభివృద్ధి చేశారన్నారు. మరో పూర్వ విద్యార్థి విశ్రాంత ఎస్‌బిఐ మేనేజర్ కె.జానకి రామయ్య మాట్లాడుతూ ఐదు నెలల క్రితం 1973–78 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో హెచ్‌ఎం కోరిక మేరకు పాఠశాలలో ముఖ ద్వారం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని దానికి అనుగుణంగా ఆచరణలో చేసి చూపడం జరిగిందన్నారు. హెచ్‌ఎం చెంచు పున్నయ్య మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు గ్రామస్తుల సహకారంతో పాఠశాలను విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా అభివృద్ధి పనులు చేయిస్తు న్నామన్నారు. పూర్వ విద్యార్థులను శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించడం జరిగింది. కొత్తపట్నం ఒంగోలు ఎంఈఓలు తులసి కుమారి, టి. పద్మావతి, టి.కిషోర్‌తో పాటు బాపిరెడ్డి జాల్‌రెడ్డి, ఎం.హరిప్రసాద్ రావు, ఎం.విజయలక్ష్మి, ఎస్‌వి నారాయణరెడ్డి, జ్వాలాంబ, హరినాథ్ రెడ్డి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావుకు నూతన కమిటీ ఘన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బూత్ స్థాయిలో బిజేపిని పటిష్టం చేయాలని జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. నూతనంగా నియమితులైన కమిటీ గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో శెగ్గెంను ఘనంగా సన్మానించారు. సభాధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు సెగ్గెం శ్రీనివాసరావు, నూతన జిల్లా కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ అందరూ పార్టీ నియమాలను పాటిస్తూ, పార్టీని బూతు స్థాయిలో పటిష్టపరచి పార్టీలో అందరినీ కలుపుకొని, రాబోయే స్థానిక ఎన్నికలను



దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యవర్గసభ్యులు నిడమానూరి సూర్య కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ వికసిత్భారత్ – 2047 దృష్టిలో పెట్టుకొని ఆ దిశగా అందరూ పని చేయాలని, కొత్త కమిటీకి అభినందనలు తెలియజేశారు. జిల్లా ఇన్చార్జి రవిశంకర్ కొత్త కమిటీకి అభినందన తెలియజేస్తూ, అందరూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. మాజీ జిల్లా అధ్యక్షులు పీవీ శివారెడ్డి మరొక మాజీ జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారెడ్డి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.



## గుర్రం జాషువారచనలు దేశానికి ఆదర్శం

దర్శి, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర దళితసేన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా 54వ వర్ధంతి సభ కవలకుంట్ల గోవిందప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు ఎంపీపీ గొల్లపాటి సుధారాణి ఆచార్యరంగ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త వరప్రసాద్ ఎంఈఓ రమాదేవి మాట్లాడుతూ గుర్రం జాషువా రచనలకు అప్పటి ప్రభుత్వాలు గండభేరన్యంపేరణ్యం తొడిగి రచనలకు పట్టాభిషేకం చేసిన ఘనత గుర్రం జాషువాకు తగ్గిందని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘసేవకులు జీవి రత్నం, రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గం గర్నపూడి ప్రేమ్ కుమార్, ఎమ్మార్పీఎస్ దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ గంధం ఇర్మియా, కొర్రలు తప్పిట డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ మీటర్లు ఆపాలని కోరుతూ ఇంటింటా కరపత్రాలు పంపిణీ

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: స్మార్ట్ మీటర్లను ఆపాలని కోరుతూ గురువారం మండలంలోని అమ్మనబ్రోలు, ఉప్పుగుండూరు గ్రామాల్లో ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా స్మార్ట్ మీటర్లు వలన వచ్చే నష్టాలపై అవగాహన కల్పిస్తూ 27 వ తేదిన ఉప్పుగుండూరులో 28వ తేదిన అమ్మనబ్రోలులో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆద్వర్యంలో నిర్వహించే సదస్సులను జయప్రదం చేయాలని ప్రజలకు వివరిస్తూ మీ ఇంటిలో బాగున్న మీటర్‌ను తొలగించి ఆదానీ కంపెనీ వారు స్మార్ట్ మీటర్‌ను బిగించడానికి వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని ప్రజాసంఘాల నాయకులు జయంతిబాబు, శ్రీకాంత్‌లు తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా మోసపు మాటలు చెప్పి బిగించే స్మార్ట్ మీటర్ల వలన శాశ్వతంగా ప్రజలపై విపరీతమైన భారాలు పడతాయన్నారు. క్రమంగా విద్యుత్ పంపిణీ కూడా ఆదానీ లాంటి బడా కంపెనీల చేతిలోకి వెళ్ళిపోతుందని ఆ ప్రమాదాలు గుర్తించి ఆదిలోనే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. దానిపై ప్రీపెయిడ్ అదనపు నష్టాలు భారాలపై అవగాహన కల్పించడానికి సదస్సులు నిర్వహిస్తున్నట్లు కరపత్రాలు ద్వారా తెలియచేయడం జరుగుతుందన్నారు ఈ సదస్సుల్లో ప్రజలు విరివిగా పాల్గొని స్మార్ట్ మీటర్ల కలిగే నష్టాలను తెలుసుకొని వాటిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రావెళ్ళ వెంకట్రావు, యు.వెంకటేశ్వర్లు, జి.బసవపున్నయ్య, కండ్లగుంట శ్రీనివాసరావు, అత్తంటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## లీజు చెరువులు సొసైటీ సభ్యులకే ఇవ్వాలి

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలో గురువారం బెస్తపాలెంలోని రాములవారి గుడి ఆవరణలో జరిగినది. బాపట్ల ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ 80వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. సొసైటీ అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సొసైటీ ఏర్పడి నేటికీ 80 సంవత్సరం సందర్భంగా వేడుకలు జరుపుకున్నారు. మాజీ ప్రెసిడెంట్ మారం రామకృష్ణారావు, మెంబర్స్ మాట్లాడుతూ సొసైటీ పరిధిలో గల చెరువులను సొసైటీలకు లీజుకి ఇవ్వకుండా పంచాయతీ సెక్రెటరీస్‌కి ఎన్నిసార్లు అర్జీలు పెట్టిన చెరువులు సొసైటీకి లీజులకి ఇవ్వకుండా వాళ్ల జేబులను నింపుకుంటున్నారు. దయుంచి మా బైలా పరిధిలో గల సొసైటీ చెరువులను సొసైటీకి లీజుకి ఇచ్చి సొసైటీ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా అధికారులను కోరుచున్నాము. బాపట్ల ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ బాపట్ల, కర్లపాలెం పెద్ద గొల్లపాలెం, తుమ్మలపల్లి, ప్యార్లి, ప్యార్లిపాడు, చింతాయపాలెం, పెద్ద పులుగు వారి పాలెం, యాజలి, గుడిపూడి, నల్లమోతు వారి పాలెం, వెదులపల్లి, సమ్మెటవారిపాలెం గల చెరువులు సొసైటి వారికి లీజులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని వారు అన్నారు.

# జీవితాలను మార్చే ఆయుధం విద్యే

- దేశ భవిష్యత్తు విద్యార్థులు చేతుల్లోనే
- మాదకద్రవ్యాలు, బెట్టింగ్లతో జీవితాలు నాశనం
- గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించిన
- సీఐ వై. రామారావు, ఎస్ఐ యం.మురళి



దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థుల జీవితా లను మార్చే శక్తివంతమైన విద్యఅని దర్శి సీఐ వై రామారావు అన్నారు. దర్శి మోడల్ స్కూల్ పొట్టి శ్రీరాములు కళాశాలను సందర్శించి, విద్యార్థులతో ముఖాముఖీ చర్చ నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యత, వ్యక్తిగత భద్రత, మానసిక ఆరోగ్యం, భవిష్యత్ లక్ష్యాలపై పలు కీలక విషయాలను వివరించారు. మీరే దేశ భవిష్యత్తు. మీరు సరిగ్గా ఎదిగితే, సమాజం పురోగమిస్తుంది. అందుకే మీరు చదువులో, నైతిక విలువల్లో ముందుండాలని కోరారు. ఎస్ఐ మురళి మాట్లాడుతూ చదువు మన జీవితాన్ని మార్చగలిగే శక్తివంతమైన ఆయుధం. చదువుతోనే మనం మంచి వ్యక్తులుగా, సమాజానికి సేవ చేయగల పౌరులుగా ఎదగగలుగుతాం. అందుకే మీ లక్ష్యాన్ని నిర్ణయించుకోండి. ప్రతి రోజూ ఏదో ఒక కొత్త విషయం నేర్చుకోండి. గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ అనే అంశాల మీద ప్రతి రోజు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రమాదకరమైన మాదక ద్రవ్యాల వినియోగం మన ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. మీరు చదువులో మంచి ప్రగతి సాధించండి. క్రమ శిక్షణ పాటించండి. ఎదుటివారిని గౌరవించండి. మీరు మంచి పౌరులుగా ఎదగడం ద్వారానే మన దేశ భవిష్యత్తు బలంగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలతో హెచ్ఐవి నివారించవచ్చు



బాపట్ల, మేజర్‌న్యూస్: హెచ్ ఐ వీ తో జీవించే వారికి మెరుగైన సేవలు అందించడం ద్వారా హెచ్ ఐ వీ నివారణ చేయవచ్చని బాపట్ల జిల్లా లెప్రసీ,ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ మహమ్మద్ సాదిక్ తెలిపారు. బాపట్ల జిల్లా లెప్రసి ఎయిడ్స్ టీబీ నియంత్రణ అధికారి కార్యాలయంలో వీక్షణ సమావేశంలో జూన్ నాటికి చేసిన కార్యక్రమాల పై జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ మహమ్మద్ సాదిక్ సమీక్ష నిర్వహించారు. మెడికల్ అండ్ హెల్త్, ఎయిడ్స్ నియంత్రణ విభాగంలో పనిచేస్తున్న ఐ సీ టీ సీ కేంద్రాలు, ఏ ఆర్ టీ సెంటర్లు, స్వచ్ఛంద సంస్థలు సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ మహమ్మద్ సాదిక్ మాట్లాడుతూ ఏ ఆర్ టీ సెంటర్లలో మందులు వాడే వారు ప్రతి రోజు సరియైన సమయానికి మందులు వాడేలా చేయాలని కోరారు. మందులు మిస్ అయిన వారిని గుర్తించి వారిని సంప్రదించి కౌన్సిలింగ్ చేసి తిరిగి మందులు వాడేలా చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు మందులు క్రమం తప్పకుండా వాడడం వలన వైరల్ లోడ్ పూర్తిగా అదుపులో ఉంటుంది. వైరల్ లోడ్ పరీక్షలో 200 కన్నా తక్కువ కాపీ లు వస్తే వారి ద్వారా ఇతరులకు హెచ్ ఐ వీ వ్యాపించదు అని తెలిపారు. టెక్నికల్ ఎక్స్పర్ట్ శశిధర్ రెడ్డి, గ్రామసిరి, మహిళామండలి, హె ల్ప్ స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, సీ టీ సీ కేం ద్రాలు, ఏఆర్‌టీ సెంటర్లు మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది ,ప్రిసన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనికాళ్ళపల్లె ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు మండలంలోని చింత పూడు పంచాయతీకి చెందిన మండల టిడిపి నాయకులు గుంటి మడుగు శ్రీనివాసవర్మ ఆర్థిక సహకారంతో సమకూర్చిన నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు, రాతపుస్తకాలు తదితర విద్యాసా మాగ్రిని గురువారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భారతి, పలువురు మాట్లాడుతూ సమాజాభివృద్ధి విద్యతోనే సాధ్యమని లక్ష్యంగా విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందించి విద్యాభివృద్ధికి చేయూతనివ్వడం అభినందనీ యమని దాత శ్రీనివాసవర్మకు పాఠశాల అంగన్వాడీ కేంద్రం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అదేవిధంగా విద్యార్థులను విద్యాపరంగా అన్నివిధాలా తీర్చిద్దేందుకు కృషిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌యం జె.భారతి, ఉపాధ్యాయు రాలు ఆలేఖ్య, అంగన్వాడీ టీచర్ షేక్ షహనాజ్, పియంసి చైర్మన్ షేక్ అఫ్రోజ్, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువ 54వ వర్ధంతి



రేపల్లె, మేజర్‌న్యూస్: అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనపై గళం విప్పిన మహాకవి చిరస్మరణీయుడు గుర్రం జాషువ అని గుర్రం జాషువా ట్రస్ట్ ప్రతినిధి రేపల్లె మాజీ కౌన్సిలర్ జూలకంటి బుజ్జి బాబు అన్నారు. గురువారం కవికోకిల, నవయుగకవి చక్రవర్తి, నవయుగ వైతాళికుడు స్వర్గీయ గుర్రం జాషువా 54వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ భవనంలో గుర్రం జాషువా ట్రస్ట్ రేపల్లె మాజీ కౌన్సిలర్ జూలకంటి బుజ్జి బాబు ఆధ్వర్యంలో గురు వారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలనకు నిరంతరం కృషి చేసిన వ్యక్తి గుర్రం జాషువా అని అన్నారు. నగరం మాజీ ఎంపీపీ. చందోలు దేవదాసు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం పార ద్రోలేందుకు తన రచనలు కవితలు ద్వారా సమాజాన్ని చైతన్యపరిచి అస్పృశ్యత నిర్మూలనకు నడుం బిగించిన గొప్ప వ్యక్తి గుర్రం జాషువ అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో గుర్రం జాషువా ట్రస్ట్ ప్రతినిధులు విశ్రాంత ఉపాధ్యాయుడు రాజారత్నం, ఉప్పొడి సుబ్బారావు, వై. బాబురావు, పి కోటేశ్వరరావు, ఏ రామరాజు, ఎన్ సుబ్బారావు, దున్న రవి, భూషణం ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



## పోలీస్‌స్టేషన్‌ని సందర్శించిన డిఎస్పీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్‌ని గురువారం కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర యశ్వంత్ సందర్శించి జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. జరగబోయే పనులపై సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంట కనిగిరి సిఐ షేక్ ఖాజావలి, హనుమంతునిపాడు ఎస్సై కే.మాధవరావు, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



## పాఠశాల సందర్శన

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపల్లి ప్రాధమిక పాఠశాలను ఎంఈఓ-2 సీవీ రమణారెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, పాఠశాల వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. పాఠశాల పారిశుధ్య అంశాలపై ఆరా తీశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## సెల్ఫ్ కేర్ కిట్లు, ఎంసిఆర్ ఫుట్వేర్ పంపిణీ

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ఏపీ స్టేట్ లెప్రా సొసైటీ వారి ద్వారా సెల్ఫ్ కేర్ కిట్లను, ఎంసీఆర్ ఫుట్వేర్ లను స్థానిక బేతనీ కాలనీలోని కుష్టి వ్యాధిగ్రస్తులకు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని విజయలక్ష్మి, జిల్లా లెప్రసి, టీబీ అధికారి మహమ్మద్ సాదిక్ పంపిణీ చేశారు. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ బేతని కాలనీలోని లెప్రసి వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల డిపిఎమ్ఆర్ క్యాంపు నిర్వహించి ఉచితముగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వ్యాధిగ్రస్తులు శారీరక శుభ్రత పాటించి మంచి ఆహారం తీసుకోవడం మంచిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ లు రత్న మంజలి, శ్రీనివాస రావు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.